keratam.in www.digital.keratam.in

కెరటం

గురువారం, 20 ఏప్రిల్ 2023 పేజీలు 08

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి బదిలీ

శామ్, ఏప్రిల్19(కెరటం ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ పై వెళ్లనున్నారు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా రానున్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని 41 జిల్లా జడ్జిలకు బదిలీ అయినది. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ పనిచేసిన ఏడాది కాలంలో కోర్టు ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భద్రాచలం, మణుగూరు మరియు ఇల్లెందు న్యాయస్థానాలలోనీ భవన సముదాయాలను కూడా సుందరంగా తీర్చిదిద్దారు, అనేక సంచలనాత్మకమైన కేసుల్లో తీర్పులిచ్చి జీవిత ఖైదు విధించారు, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ గా అనేక లోకదాలత్ మీటింగులని నిర్వహించి, లోక దాలతులల్లో వేల కేసుల్లో పరిష్కరించారు, వారి సేవలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు మరియు న్యాయవాదులు మర్చిపోలేనివి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పై న్యాయస్థానాల పరిధిలో తనదైన ప్రత్యేక శైలిలో చెరగని ముద్రను వేశారు.

### మంచినీరు అందించలేని ఎమ్మెల్యే

# రాజీనామా చేయాలి

- కిన్నెరసాని మంచినీటిని ప్రతిరోజూ సరఫరా చేయాలి
- తాగునీటి సౌకర్యం కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో బీఆర్ఎస్ సర్కార్
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- బీఎస్పీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన



2

### ఐకెపి వివోఏల సమస్యలను

# తక్షణమే పరిష్కరించాలి

- వివోఏ లకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలి
- పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్

2

### కూలీల కడుపునింపని

# ఉపాధి హామీ పథకం

- కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.750 చెల్లించాలి
- ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి
- ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్
- ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 28న చలో కలెక్టరేట్
- కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ పిలుపు

శామ్, ఏప్రిల్19(కెరటం ప్రతినిధి)

ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.750 చెల్లించాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చుంచుపల్లి మండలం పెనగడప చెరువులో పనిచేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల దగ్గరికి వెళ్లి కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల నుద్దేశించి అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(చట్టం)- 2005లో పార్లమెంటులో చేయబడింది. రూ.272 కూలీ ఉపాధి కూలీలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. కానీ కొలతల పేరుతోటి మోకాలుకి బోడ గుండుకి ముడిపెట్టినట్లుగా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉందని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, సామాన్య ప్రజలు నడ్డి విరిసే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పరిపాలనను కొనసాగిస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామి కూలీకి ,రోజు కూలి కొలతలతో సంబంధం లేకుండా 750రూపాయలు చెల్లించాలి. పని ప్రదేశం దగ్గర మంచినీరు, గుడారాలు, మజ్జిగ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రభుత్వం తరపున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పనిచేసిన స్లిప్పులు నెలలు తరబడి



ఇవ్వకుండా ప్రభుత్వం నాన్చివేత నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, పనిచేసిన డబ్బులను నెలల తరబడి వారి అకౌంట్లో వేయకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు.

100 రోజుల పని దినాలను, 200 రోజులకు పెంచాలని, పని దగ్గర వడదెబ్బకు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని, ఫీల్డ్ అసిస్టెంట్,మెట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. వారికి కనీస వేతన చట్టం ప్రకారం 29వేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో తగ్గించిన నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, జాబ్ కార్డు ఉన్న వాళ్లకు అందరికీ పనులు కల్పించాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీల బాగుగులను మరిచి, ఆదాని, అంబానీ ఆస్తులను కాపాడటంలో జి హుజూర్ అని అంటూ, ఊడిగం చేస్తున్నాయని మండిపడ్డారు. సమ్మర్ అలవెన్స్లు, ఉపాధి కూలీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని చెప్పి ఈనెల ఏప్రిల్ 28వ, తారీఖున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రదర్శన,ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, రాణి, సంజీవ్ రావు, ఇందిర, షబానా, రాంబాబు, లక్ష్మయ్య, శివ, సరిత తదితరులు పాల్గొన్నారు.



## మంచినీరు అందించలేని

# ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

- కిన్నెరసాని మంచినీటిని ప్రతిరోజూ సరఫరా చేయాలి
- తాగునీటి సౌకర్యం కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో బీఆర్ఎస్ సర్కార్
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- బీఎస్పీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన






**శామ్, ఏప్రిల్19(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెంలో వారం రోజులుగా తీవ్ర మంచినీటి సమస్య నెలకొందని బీఎస్పి రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. బుధవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం ప్రాంగణంలో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి పుట్టినట్లు, తనకు తాను అపర భగీరథుడిగా చెప్పుకునే వనమా వారం రోజుల నుంచి పట్టణంలో తీవ్రస్థాయి మంచినీటి ఎద్దడి ఉంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల కనీసం అవసరమైన తాగునీటి సమస్యలు కూడా పరిష్కరించలేని ఎమ్మెల్యే వనమా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయలతో చేపట్టిన కిన్నెరసాని మంచినీటి పథకం వనమా కుటుంబం చేసిన అతి పెద్ద అవినీతి కుంభకోనమని విమర్శించారు. నీటి ఎద్దడి రోజు రోజుకు తీవ్రమవుతుందని, రానున్న మే,జూన్ మాసాలలో పరిస్థితులు మరింత చేయి దాటిపోయే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని నీటి సమస్య ఈ విధంగా ఉంటే నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలలో పరిస్థితులను ఏ విధంగా ఉంటాయో ఒక్కసారి అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రజలకు కనీస అవసరాలు అయినటువంటి తాగునీటి సౌకర్యం కల్పించలేని నిస్సహాయ, దౌర్భాగ్య స్థితిలో బీఆర్ఎస్ సర్కార్ ఉందని ఆక్షేపించారు. సమస్యలను గాలికి వదిలేసి ఆత్మీయ సమ్మేళనాలు, ఇఫ్తార్ విందులు, సన్మానాలకే ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్ పాలకవర్గం అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. నీటి సమస్య పరిష్కారం కాకపోతే ఎమ్మెల్యే వనమా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని బీఎస్పీ శ్రేణులు కార్యకర్తలు మహిళలతో అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు గంధం మల్లికార్జున్ రావు, గుడివాడ రాజేందర్, మాలోత్ వీరు నాయక్, శారద, లక్ష్మీ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి వివోఏల సమస్యలను

# తక్షణమే పరిష్కరించాలి

- వివోఏ లకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలి
- పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్



**శామ్, ఏప్రిల్19(కెరటం ప్రతినిధి)**

ఐకెపి వివోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి రూ.26000 వేతనం ఇవ్వాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ఐకెపి విఓఏల నిరవధిక సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరింది. తెలంగాణ రాష్ట్రంలో ఐకెపి వివోఏలు ఈ సమ్మె చేయడానికి ప్రభుత్వమే కారణమన్నారు. సమస్యలు పరిష్కరించాలని వారు ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదన్నారు. ప్రభుత్వం వివోఏలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా పని భారం విపరీతంగా పెంచిందని విమర్శించారు. ఆన్లైన్లో రిపోర్టులు, ఆఫ్లైన్ మీటింగ్, ప్రభుత్వ సర్వేలతో పాటు అనేక పనులు చేస్తూ ప్రజలకు, బ్యాంకులకు మధ్య వారధిగా ఉంటూ కోట్ల రూపాయలు ప్రజలకు బ్యాంకుల నుండి ఇప్పిస్తూ తిరిగిరికవరీ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం గుర్తించట్లేదన్నారు ఎద్దేవా చేశారు ఇంత కష్టపడి పని చేస్తున్న వారికి జీతాలు పెంచడానికి ఈ ప్రభుత్వానికి చేతులు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఐకెపి వివోఏలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థను సెర్పును గుర్తింపు వచ్చేలాగా ముందంజలో ఉంచింది వివోఏ లేనన్నారు. ఇంతా కష్టపడి పని చేస్తున్న వివోఏ ల జీతాలు పెంచకపోవడం దుర్మార్గమన్నారు. వివోఏలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, వివోఏలను సేర్పు ఉద్యోగుల గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ట్యాబులు ఇవ్వాలని, ఆన్లైన్ రిపోర్ట్ లు చేయమని, గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని, వివోఏ జీతాలు వివోఏ ల ఎకౌంట్లోనే వేయాలన్నారు. అభయ హస్తం డబ్బులు, పొదుపు సంఘాలకు ఇవ్వాలని అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షులు హెచ్ మధు, రూరల్ యూత్ అధ్యక్షులు గిరి ప్రసాద్, శ్రీకాంత్, కిరణ్, రామకృష్ణ, అశోక్, రవి భవాని తదితరులు పాల్గొన్నారు.



## టిపిడియూ సభ్యుడికి చేయూత

**శామ్, ఏప్రిల్19(కెరటం ప్రతినిధి)**

టిపిడీయూ శ్రీ మాత అడ్డ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ తల్లి దశదిన కార్యక్రమానికి కొత్తగూడెం పట్టణ కమిటీ సభ్యుడు కార్తిక్ (3 ఇంక్లైన్) ద్వారా 25 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. కార్యక్రమానికి తమ వంతుగా రూ.1000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు మౌలాలి బాబా, జిల్లా అధ్యక్షుడు మర్రి కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి ధర్మపురి నరేష్,పట్టణ కార్యదర్శి మటేటి వెంకట్ కార్తిక్ మరియు శ్రీమత అడ్డ సభ్యుడు స్వామి అన్న గారు పాల్గొని సానుభూతి తెలిపారు.

